విలేకరులు కావలెను

తేజ దినపత్రికకు

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని

మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి ,

చిరుమామిడి, సుల్తానాబాద్

వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..

ములుగు, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్, మహబూబాబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను

సెల్ 90006 88122

తెలంగాణ తేజ

○ ప్రాంతీయం

○ కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్

○ ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్

○ మహబూబ్‌నగర్ ○ నల్లగొండ

శుక్రవారం 4-04-2025 పేజీలు : 8

Follow :www.telanganateja.com

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన
# సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**తేజ న్యూస్ ఏప్రిల్ 3 ( కరీంనగర్)**

నగరంలోని నలభై అయిదవ డివిజన్ సాయినగర్ లో సుడా నిధులు పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు గ్రామాలలో అవసరమైన చోట సుడా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తుందన్నారు.కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల వినోద శ్రీనివాస్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్య స్థాపకుడు ,ఓటమి ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్

## వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బొంతల కళ్యాణ్ చంద్ర

**తేజ న్యూస్ ఏప్రిల్ 3 ( కరీంనగర్)**




హిందూ సామ్రాజ్య స్థాపకుడు, హైందవ వీరత్వానికి ప్రతీక , ఓటమీ ఎరుగని ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా ప్రాంగణం వద్ద చిత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి కళ్యాణ్ చంద్ర ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించి, హైందవ ధర్మ రక్షణ, స్థాపన కోసం వీరోచిత పోరాటాలు చేసిన ధీరుడు, యోధులు, మహనీయులు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. శివాజీ అవలంబించిన యుద్ధ నైపుణ్య వ్యూహాలతో సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేసి , వందలాది కోటలు తన ఆధీనంలో ఉంచుకొని , లక్షలాదిమందితో సైన్యాన్ని తయారు చేశారని తెలిపారు. కొండలపై సాంకేతిక విలువలతో శత్రు దుర్భేద్యమైన కోటలను నిర్మించడంలో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రపంచ ఖ్యాతిని సొంతం చేసుకున్నారన్నారు.



# ఎట్టకేలకు మోక్షం...

**- కరకట్టల నిర్మాణ పనులు ప్రారంభం - రాళ్లవాగులో మట్టి చదును - రూ. 250 కోట్లు కేటాయింపు**

**- రాళ్లవాగు బ్యాక్ వాటర్‌తో తప్పనున్న ముంపు గండం**

**మంచిర్యాల, ఏప్రిల్ 3:** గోదావరి వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టలు కట్టాలనే ప్రతిపాదనకు ఎట్టకేలకు మోక్షం లభించింది. జిల్లా కేంద్రంలోని రాళ్లవాగులో కరకట్టల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. కరకట్టల నిర్మాణం పూర్తయితే ఇన్నేళ్లుగా ముంపు బాధలు పడుతున్న జిల్లా కేంద్రంలోని పలు కాలనీల ప్రజలకు ఆ బాధలు తప్పుతాయి. వర్షాకాలంలో రాళ్లవాగు ఉప్పొంగి ఏడెనిమిది కాలనీలు నీట మునుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకున్న నీటిపారుదలశాఖ అధికారులు వాగుకు ఇరువైపులా కరకట్టల నిర్మాణానికి ప్రతిపాదనలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అందజేశారు. వరద రక్షణ గోడల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు, భూసేకరణ అవసరం అవుతుండగా తలకు మించిన భారంగా భావించిన కేసీఆర్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను బుట్టదాఖలు చేసింది. వరుసగా రెండు సంవత్సరాలుగా జూలైలో కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లా కేంద్రంలో జనజీవనం అతలాకుతలం అవుతోంది. 2022 జూలై 13న కుండపోతగా వర్షం కురవడంతో జిల్లా కేంద్రంలోని వాగులు పొంగిపొర్లి గోదావరి ఉప్పొంగింది. వాగుల్లో నీరు ఎదురెక్కి గృహాల్లోకి చేరింది. అర్ధరాత్రి ఒక్కసారిగా వరదలు రావడంతో ప్రజలు తేరుకొనేలోపే కాలనీలు నీట మునిగాయి. భారీ వరదల కారణంగా ఏడెనిమిది కాలనీలు 48 గంటల పాటు నీటిలోనే మగ్గాయి. తిరిగి గత సంవత్సరం జూలైలో కురిసిన వర్షాలకు మళ్లీ ఆయా కాలనీలు నీట మునిగాయి. దీంతో ముందస్తుగా ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు.

# “ఖని’ జియం ఆఫీస్ టర్నింగ్‌లో ప్రమాదం...





**తేజ న్యూస్ ఏప్రిల్ 3 (రామగుండం /గోదావరిఖని)**

‘ఖని’ జియం కాలనీ టర్నింగ్ లో ప్రమాధం జరిగింది. మంచిర్యాల వైపు నుంచి “ఖని” బస్ స్టేషన్ వైపు వస్తున్న లారీ బొల్తా పడింది...వెనుకనే ఉన్న ఐ ఆర్ ఏ బెంగుళూరు బస్సు బొల్తా పడిన లారీ ని ఢీ కొంది.

బస్సులో ఉన్న పలువురు ఏప్రిల్ 3 ప్రయాణీకులకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ప్రమాధ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# చత్రపతి శివాజీ శూద్ర ఆత్మాభిమానానికి నిదర్శనం

**బ్రాహ్మణ దురాహంకారాన్ని ధిక్కరించిన బహుజన చక్రవర్తి శివాజీ**

**చత్రపతి శివాజీ పోరుషాన్ని, సాహూ మహారాజ్ సమతా స్ఫూర్తిని మనమంతా అందిపుచ్చుకోవాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు**



పెద్దపల్లి ఏప్రిల్ 3 : చత్రపతి శివాజీ మహారాజ్ శూద్ర ఆత్మాభిమానానికి నిదర్శనమని సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు. గురువారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 345 వ వర్ధంతి కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం ప్రమీల - నగేష్ లు హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లో వెనుకబడిన జాతిలో శివాజీ 1630 ఫిబ్రవరి 19 న జన్మించారన్నారు. శివాజీ తల్లి జిజియా బాయి పర్యవేక్షణలో గొప్ప వీరునిగా ఎదిగి పీష్వా చిత్ పవన్ బ్రాహ్మణులను ఎదిరించి బీజాపూర్ సుల్తాన్ ని ఓడించారన్నారు, రాయ్ ఘడ్ ను రాజధాని గా చేసుకుని శివాజీ స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని కొల్పారని తెలిపారు.బాబాసాహెబ్ అంబేద్కర్ లోతైన వాస్తవిక చారిత్రక పరిశోధన ,అధ్యయనం వలన మహాత్మా జోతిరావు పూలే, శివాజీల అసలైన చరిత్ర మనకు లభించిందన్నారు. బ్రాహ్మణ అహమాతలు ,అమానవీయ అధర్మానికి వ్యతిరేకంగా మహాత్మా జోతిరావు పూలే చేసిన పోరాటం, అతని చరిత్రను మరుగున పరిచేసినప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ వెలికితీసి పూలేను తన గురువుగా ప్రకటించుకుని పూలే నడిపిన పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు.ఛత్రపతి శివాజీ పీష్వా బ్రాహ్మణుల యొక్క దుర్మార్గాన్ని ఎదిరించిన గొప్ప శూద్ర చక్రవర్తిని. అలాంటి గొప్ప వీరుని చరిత్రను ఆయన సమాధిని వెలుగులోకి తీసుకుని వచ్చిన మహాత్మా జోతిరావు పూలే 1869 లో పవాడా ఛందస్సు లో శివాజీ చరిత్ర ను కావ్యంగా రచించారని తెలిపారు.ప్రతి సంవత్సరం మహారాష్ట్ర లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా జరుపుతారని అన్నారు.1927 సంవత్సరం నాటికి శివాజీ పుట్టి 300 సంవత్సరాలు అయిన సందర్భంగా త్రిశత జయంతి ఉత్సవాలు జరిగాయన్నారు. మహారాష్ట్ర లోని కొలబా జిల్లాలోని బద్లాపూర్ అనే చిన్న పట్టణంలో శివాజీ జయంతి వేడుకల్లో డా.అంబేద్కర్ పాల్గొని ప్రసంగించినట్లు గుర్తు చేశారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ శివాజీ స్వతంత్ర సామ్రాజ్యాన్ని ఎలా ఏర్పాటు చేసినదీ, ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి వివరించారని తెలిపారు. .పీష్వా బ్రాహ్మణుల కులతత్వంతోశివాజీ మహారాజ్ 1680 ఏప్రిల్ 3 న హత్యగావించబడి మహారాష్ట్ర సామ్రాజ్యం బలైపోయిందని అంబేద్కర్ చెప్పారని తెలిపారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ మహారాష్ట్ర లో పాలకుడు అవడానికి నాడు మనుస్మృతి ఒప్పుకోలేదనీ.శివాజీ శూద్రుడైన కారణంగా అతణ్ణి అవమానించారని, .హిందూ మతంలో అసమానతలు . కులవివక్ష , అంటరానితనం, సమానత్వపు విలువలు లేవు అన్నది అందరికీ విదితమే తెలిపారు. నేడు హిందూ మతం పేరుతో కొంతమంది కుట్రలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ ,బీసీలలో ద్వేషాన్ని, అవాస్తవాలను నూరిపోస్తున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజును బ్రాహ్మణులే హత్య చేశారని తెలుసుకొన్న శంభాజీ మహారాజ్ , హత్యచేసిన హంతక బ్రాహ్మణులను ఏనుగు కాళ్ల కింద తొక్కించి ప్రతీకారం తెచ్చుకున్న విషయాన్ని. ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అందుకే ఎస్సీ ఎస్టీ బీసీలు అంతా అసలైన చరిత్ర ను తెలుసుకోవాలన్నారు.శివాజీ హిందూరాజ్య స్థాపన కోసం పోరాటం చేయలేదనీ ఆయన సమానత్వపు విలువలు కోసం పనిచేసిన వ్యక్తి అని, ఆయన మతం కోసం ప్రాకులాడలేదనీ .ఆయన జనం కోసం, జనం సంక్షేమం కోసం తపించిన శూద్ర రాజు అని .అన్ని మతాల పట్ల గౌరవంతో సహనంతో మానవతా విలువలు పాటించిన గొప్ప రాజు శివాజీ అని మరువరాదని తెలిపారు. నాటి నుండి నేటి వరకు సమసమాజ నిర్మాణం కోసం త్యాగం చేసిన మహనీయులందరినీ పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు కుమ్మరి యువరాజ్, చీమల ఆనంద్ , జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్ ,గూడూరు లవన్ కుమార్, నాసా సునీత , తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్స్ లో పీఎం మోదీ ఫోటో పెట్టాలి



**జమ్మికుంట, ఏప్రిల్03:** ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో రేషన్ షాప్స్ సందర్శించిన మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో రేషన్ షాప్స్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఉచిత రేషన్ బియ్యం పంపిణీ పథకం కింద కరోనా సమయం నుండి దేశ ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం ప్రజలకి అందిస్తుంటే కనీసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటాన్ని రేషన్ షాప్ లలో ఉంచకపోవడం బాధాకరం, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందిస్తున్న ఉచిత బియ్యం పథకాన్ని చేరువ చేస్తున్న నరేంద్రమోదీ ఫోటో పెట్టాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి , ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి తిరుపతిరెడ్డి వట్టపల్లి సంజీవ్, రామంచ సంపత్ మట్ట నారాయణరెడ్డి, కొక్కుల దేవేందర్ బుర్ర మల్లయ్య, వట్టపల్లి శరత్ చంద్ర, బ్రహ్మానందం, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ ఏప్రిల్ 03**

నగరంలోని నలభై అయిదవ డివిజన్ సాయినగర్ లో సుడా నిధులు పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు గ్రామాలలో అవసరమైన చోట సుడా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తుందన్నారు.కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల వినోద శ్రీనివాస్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిపందుల దాడిలో పంట ధ్వంసం



**కోనరావుపేట:** ఏప్రిల్3: మండలంలోని ధర్మారంలో అడవిపందుల దాడిలో వరిపంటధ్వంసం అయింది. ధర్మారం గ్రామానికి చెందిన మల్యాల సుమన్రెండెకరాలలో వరిపంట సాగు చేస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో కోసేందుకుసిద్ధమవుతున్న తరుణంలో అడవిపందులు పంటపై పడి ధ్వంసం చేశాయి.పంట చేతికందే దశలో ధ్వంసం కావడంతో రైతు బోరున విలపిస్తున్నాడు..అడవిపందుల దాడిలో వరిపంట ధ్వంసం అయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎస్సీ ఎస్టీ సంక్షేమంలో పురోగతి సాధించిన కరీంనగర్ జిల్లా

## -రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





**కరీంనగర్ ఏప్రిల్ 03,**

సమీక్ష సమావేశంలో అధికారులు సమర్పించిన నివేదికలు పరిశీలించానని, ఎస్సీ ఎస్టీలకు అందాల్సిన సంక్షేమంలో కరీంనగర్ జిల్లా పురోగతి సాధించిందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యలపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ రిజర్వేషన్ పాటించాలని అన్నారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పాలని సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతినెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలు భూమాత పోర్టల్ ద్వారా పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వ భూముల్లో కట్టుకున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్

**తేజ న్యూస్ హుజురాబాద్, ఏప్రిల్ 3 :**



హుజురాబాద్ నియోజకవర్గం దమ్మక్కపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఇల్లందుల సమ్మయ్య తల్లి ఇల్లందుల లింగమ్మ, అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహనికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ , మృతదేహాని పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య , ద్రవిడ మహాసభ కన్వీనర్ రామ్ రాజేశ్వర్ ,బొడిగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహంను ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి : చిన్నం బాలరాజు



**తేజ,( చౌటుప్పల్ ఏప్రిల్3):** దొడ్డి కొమరయ్య 98వ జయంతి కార్యక్రమంను చౌటుప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యాదాద్రి జిల్లా కోశాధికారి చిన్నం బాలరాజు కురుమ మాటా ్లడుతూ ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం మహిళల పై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య ముందుండి పోరాడి విసునూరి దొరల తుపాకి గుండ్లకు ఎదురొడ్డి అమరుడై సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన దొడ్డి కొమరయ్య విప్లవ వీరున్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేత మహిళలపై దాడులు వివిధ సమస్యలపై ప్రజలను చైతన్యం చేసి రాజకీయంగా ఆర్థికంగా ఎదిగి రాజ్యాధికారం సాధించినరోజే ఆ విప్లవ వీరుని ఆశ యాలు సాధించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరసింహ కురుమ, ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కంకల కృష్ణ కురుమ ,మండల అధ్యక్షులు కొండే శ్రీశైలంకురుమ, నాయకులు కడగంచి చలమందరాజు కురుమ, వల్లూరు భోగయ్య కురుమ, బచ్చ మల్లేశం కురుమ, నారి బాలరాజు, అచ్చని కృష్ణ కురుమ, కంకల శేఖర్ కురుమ, కొండే నరసింహ కురుమ, బాలం బాలక్రిష్ణ కురుమ, డోకె వెంకటేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం అందించడం

# ప్రజా ప్రభుత్వం వల్లనే సాధ్యమైంది

**బోయినిపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 03** ఏప్రిల్,రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని పేద ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు గురువారం బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారుఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంమాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడూ ఈ సన్నబియ్యం పేదలకు పంపిణీ చేయాలి అనే విషయం ఆలోచించలేదని .ఈ సన్న బియ్యం సామాన్య ప్రజలకు కూడా అందించాలి సామాన్యులు ఆరోగ్యంగా ఆత్మగౌరవంతో ఆత్మస్థైర్యంతో బ్రతకాలని ఆలోచించి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో ప్రజా ప్రభుత్వ హయాంలో ఉగాది రోజున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారురాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం కొలువుదీరిందని దేశంలో ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇలాంటి పథకం ఎక్కడా లేదని అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన పాలకులు ఈ రాష్ట్రాన్ని దివాలా తీయించి, ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టివేసారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి సగటున 500 నుండి 1000 రూపాయల వరకు కరెంట్ బిల్లు కట్టేవారని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా 200 యూనిట్ల వరకు గృహ అవసరాల కోసం ఫ్రీ కరెంట్ ను అందిస్తుందని పేర్కొన్నారు 500 వందల రూపాయలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది మాత్రమే అని వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడు తూ రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ బియ్యం పోర్టిఫైడ్ అయి ఉంటాయని, ఎనీమి యా నియంత్రణతో పాటు బలహీనంగా ఉన్న మహిళలు, చిన్నపిల్లలకు ఇది బాగా ఉపయోగపడుతుంది అన్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ అధికారుల మీద బాధ్యత పెరుగుతుందని కలెక్టర్ గుర్తుచేశారు. సన్నబియ్యంకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అక్రమ రవాణా ఎవరైనా చేస్తే వాటిని పసిగట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు లబ్ధిదారులకు మాత్రమే బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతులమీదుగా సన్నబియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్,జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల,ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**అధైర్యపడకండి..ఆదుకుంటాం...**

**బోయినిపల్లిలో షాట్ సర్క్యూట్ తో దగ్ధమైన పూరి గుడిసె**

**పరామర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

బోయినిపల్లి మండల కేంద్రంలో టేకు శంకరయ్య - పద్మ దంపతులకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు గురువారం ఉదయం దగ్ధం కాగా, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరామర్శించారు. షార్టు సర్క్యూట్ వల్ల పూరిగుడిసె మొత్తం అంటుకుని ఇంట్లో ఉన్న వస్తువులు, బీరువాలో దాచుకున్న నగదు తో పాటు ఆభరణాలు, దుస్తులు దగ్ధమయ్యాయని తమ గోడును బాధితులు ఎమ్మెల్యే, కలెక్టర్ కు వివరించారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలను అందజేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ హామీ ఇచ్చారు

## పశువులకు పశుగ్రాసం కోసం ఆర్థిక సహాయం



**ఇల్లంతకుంట మండలం (తెలంగాణ తేజ) ఏప్రిల్ 03**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గోశాల కు 5000 రూపాయలు గాలిపెల్లి గ్రామానికి చెందిన పులి మధు గౌడ్ గోశాలలోని పశువులకు పశుగ్రాసం కోసం గాను ఆర్థిక సహాయం అందజేసినట్టు గోశాల చైర్మన్ అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి తెలిపారు. అదేవిధంగా వేములవాడకు చెందిన జయేందర్ సింగ్ రాథోడ్ మరో ముగ్గురు కలిసి 9200 పశుగ్రాసం కోసం గాను ఆర్థిక సహాయం అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు.ఆర్థిక సహాయం అందజేసిన పులి మధు గౌడ్ జయేందర్ సింగ్ రాథోడ్ లకు శ్రీకృష్ణ గోశాల కార్యవర్గం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పశుగ్రాసం కోసం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని గోశాల కమిటీ చైర్మన్, సభ్యులు, కోరారు

## త్వరగా విగ్రహాల ఆవిష్కరించేందుకు కృషి

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**తేజ (తిమ్మాపూర్ ఎప్రిల్ 03):-**
జిల్లాలోని తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకోల్పిన మహనీయుల విగ్రహాలను త్వరగా ఆవిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు . గురువారం రోజున కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నదానికి వచ్చిన సందర్భంగా తిమ్మాపూర్ పోలిటికల్ జేఏసీ కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్,దుండ్ర రాజయ్య, ఎలుక ఆంజనేయులు, కనకం రాములు, మేడి అంజయ్య తదితరులు కలిసి తిమ్మాపూర్ లోని మహనీ యుల విగ్రహాలను త్వరగా ఆవిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు డిల్లీలో ఉన్నారని వాళ్ళు రాగానే మాట్లాడి ఆవిష్కరణ పనులు వేగవంతం చేస్తామని చెప్పారు.మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించడానికి ప్రభుత్వాన్ని ఒప్పించానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా పోలీసు కమిషనర్ గౌస్ అలం సహకరించాలని సూచించారు. ఏ మహనీయుల విగ్రహాలు అయిన, నాయకుల విగ్రహాలు అయిన ప్రభుత్వ స్థలాల్లోనే ఉంటాయని గుర్తు చేశారు, తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకోల్పిన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కోసం నాయకులు అందరూ కలిసి జేఏసీ ఏర్పడి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాతంగి శంకర్ దుండ్ర రాజయ్య, వంతడుపుల సంపత్ ఎలుక ఆంజనేయులు, కనకం రాములు, మేడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే సన్న బియ్యం పంపిణీ

**బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**తేజ(తిమ్మాపూర్ ఎప్రిల్ 03):-**
కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్ ల ద్వారా ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 80 కోట్ల మంది లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్న క్రమంలో గురువారం బీజేపీ కార్యకర్తలు రామక్రిష్ణ కాలనీ లోని రేషన్ షాప్ వద్ద ప్రచారం చేసారు. ఈ సందర్భంగా జగదీశ్వరాచారి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ 5 ఏళ్ల పాటుగా ఉచితంగా బియ్యం ఇస్తున్న విషయం చెప్పకుండా, అవే నిధులతో సన్న బియ్యం కొనుగోలు చేసి ఇస్తున్నారని అన్నారు.కేంద్రం ఇస్తున్న బియ్యం విషయంలో రేషన్ షాప్ ల వద్ద ఉన్నటువంటి మిషన్ ద్వారా రసీదు లను ప్రజలకు చూపించి వివరించారు.పేద ప్రజలకు ఇస్తున్న ఉచిత బియ్యం పంపిణీ లో రాష్ట్ర వాటా ఎంత అనే విషయాన్ని కప్పి పెడుతున్నారని ఆరోపించారు.కేంద్రం ఇస్తున్నటువంటి ఉచిత బియ్యం పంపిణీ ని తామే ఇస్తున్నామని చెప్పుకోవడం, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం నిస్సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంచిదే అయినప్పటికీ గొప్పలకోసం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.5 ఏళ్ల పాటుగా కేంద్రం అందించే ఉచిత బియ్యం పంపిణీ ని ప్రజలు గమనించాలని తెలిపారు. ఎడ్ల భూంరెడ్డి, దుర్గంటి శేఖర్, చింతలపల్లి రవీందర్ రెడ్డి, సిరికొండ వెంకట్రావు, మార్క కనకయ్య,రంగు భాస్కర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలి**

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్**



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) ఏప్రిల్ 03**
గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిందుతులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని,ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసులను దర్యాప్తు చేయాలన్నారు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై దృష్టి సారించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచ డానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి,పేకాట,పిడిఎస్ రైస్ గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు సైబర్ కేసులపై దృష్టి సారించి సాంకేతికత వినియోగించుకొని కేసులను చేధించాలని ఆదేశించారు అదేవిధంగా గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు, యువత సైబర్ నేరలపై, బెట్టింగ్ యాప్స్,గేమింగ్ యాప్స్ వాళ్ళ కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్ వెంకటేశ్వర్లు,మధుకర్ నాగేశ్వరావు ఎస్ఐ లు,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరణ

### స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు



**సింగరేణి తెలంగాణ తేజ**

సింగరేణి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, ఎంపీడీవో సురేందర్ మండల స్థాయి గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ వికాసం ఈనెల 14 వరకు పొడిగించిందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తులు సమర్పించి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో దండో ద్వారా విస్తృత ప్రచారం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సమావేశం తెలిపారు. ఈ పథకానికి ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, దరఖాస్తు చేసుకునేటప్పుడు అవసరమని తెలిపారు.

**సింగరేణి ఎంపీడీవో సురేందర్ మాట్లాడుతూ**

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల 41 గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్.

**తేజ న్యూస్ హుజూరాబాద్, ఏప్రిల్ 03:**



హుజూరాబాద్ నియోజకవర్గం దమ్మక్కపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఇల్లందుల సమ్మయ్య తల్లి ఇల్లందుల లింగమ్మ,అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీన ర్ ఇమ్మడి దయాకర్,మృతదేహాని పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినా రు. ఈ కార్యక్రమం లో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య ,ద్రవిడ మహాసభ కన్వీనర్ రామ్ రాజేశ్వర్ ,బొడిగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి బందుక్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు పొన్నం ప్రభాకర్ అన్నా వెంటా లక్ష్మణుడై నడిచే నవయువ నాయకుడు

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**



పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడుతన వాణి బాణి వినిపించి ప్రజల్లో పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నా ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎన్ని అవమానాలు ఎదురైనా.ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా. వాటన్నింటినీ తట్టుకొని.ధైర్యంగా నిలబడిన గొప్ప వ్యక్తి కాంగ్రెస్ పార్టీ యంగ్ డైనమిక్ తెలంగాణ బిసి మాస్ లీడర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ హుస్నాబాద్ నియోజక వర్గం

**స్వస్థలం**

హుస్నాబాద్ నియోజక వర్గం కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన తాళ్ళపల్లి భారతి లింగయ్య గౌడ్ ఏకైక వారసుడు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి భక్తుడు పొన్నం ప్రభాకరన్నా వెంట లక్ష్మణుడై నడుచే యువ నాయకుడు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే బడుగు బలహీన వర్గాల యువ నాయకుడుగా పెరు కాంగ్రెస్ పార్టీ అంటే కొంత మందే గుర్తుకొస్తారు అందులో ఒక యువ నేత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతయిన ఉంది.. ఎందుకంటే ఎవరైనా సరే వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయం చేస్తారు కానీ ఈయన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది అనేది పాత సామెత కానీ ఇయన గురించి ఎంత ఎక్కువ మాట్లాడితే అంత మంచిది ఇది కొత్త సామెత ఎందుకంటే గత పది సంవత్సరాలు నుంచి ఫుల్ టైం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయాన్ని కొనసాగిస్తుండు. అతడు పది సంవత్సరాలు నుంచి కాంగ్రెస్ పార్టీని పట్టుకొని కాంగ్రెస్ పార్టీ గోంతును పది సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై ముక్కు సూటిగా ప్రశ్నించిన యువ నేత గా కాంగ్రెస్ పార్టీలో గుర్తింపుసాధించాడు ఈ రోజులలో పూటకో కండువా కప్పుకునే నాయకులు చాలా మంది ఉన్నారు కానీ తాళ్ళపల్లి శ్రీనివాస్ గారు (నాది ఒక్కటే పార్టీ ఒక్కటే మాట ) అనే సిద్ధాంతంతో ఎవ్వరు ఎన్ని కుట్రలు చెసినా అతని అనుచరులను బెదిరింపులకు గురిచెసిన వెనుకడుగు వెయకుండా అందరికి నేను ఉన్నా భరోసా కల్పించిన యువ నాయకుడు బాధలను అవమానాలను దిగమింగు కుంటూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాడు. అంతేకాకుండా నిజాయి తీపరుడు, ముక్కుసూటిగా మాట్లాడే గుణం,నమ్మిన వాళ్ళ కోసం ఎంతదూరం అయిన పోయె వ్యక్తిత్వం కల్గిన నాయకుడు విద్యావంతుడు, అందరిని కలుపుకుని పోయే గుణం ఉన్న నాయకుడు ఏ పార్టీ నాయకుని అలాగే ప్రజలు ని అడిగిన చాలా మంచోడు అనే మాట వస్తుంది ఒక రాజకీయ నాయకునికి ఇంతకన్నా కావాల్సింది ఏముంది

**ముప్పై సంవత్సరాలలోనే రాష్ట్ర నాయకునిగా ఎదిగిన గాలిబోళ్ల నాయకుడు**

**రాజకీయ ప్రస్థానం**

ఎన్ ఎస్‌యుఐ వైపిఆర్ కాలేజీ ప్రెసిడెంట్‌గా మొదలైన రాజకీయ ప్రస్తావన ఎన్ ఎస్ యు ఐ మండలాధ్యక్షుడుగా యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ కార్యదర్శిగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఓబిసి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా అంచాలంచెలుగా ఎదిగిన యువ నాయకుడుపొన్నం ప్రభాకర్ శిష్యుడిగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పేరుగాంచిన తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎన్నో పదవులు, ఎన్నో ప్రశంసలు పొందిన మన నాయకుడు మన తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడన్నా రాబోయే రోజుల్లో రాజకియంగా మంచి స్థాయి లో ఉండాలని అభిమానులు మరియు ప్రజలు కార్యకర్తలు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని కోరుకుంటున్నట్లు తెలియజేశారు

# ఆడపిల్ల పుట్టడం ఆ ఇంటికి అదృష్టం

### స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సురేందర్

**సింగరేణి తెలంగాణ తేజ**



ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామపంచాయతీలో మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, ఎంపీడీవో సురేందర్ హాజరయ్యారు. గుంపెల్ల గూడెం గ్రామపంచాయతీలో మోతి రామకృష్ణ, స్వప్నాలకు ఆడపిల్ల జన్మించినందుకు గురువారం మండలాధికారులు వారి స్వగృహానికి చేరుకొని శాలువతో, స్వీట్ బాక్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, ఎంపీడీవోలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లకు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు చేయూతనివ్వాలని, ఆడపిల్ల పుట్టడం ఆ ఇంటికి అదృష్టమని అన్నారు. ఆడపిల్ల పుట్టిందని బాధపడుతూ నిరాశగా ఉండకుండా ఆడపిల్లే ఆ ఇంటి అదృష్టం గా భావించి చేతనందిస్తూ విద్యారంగంలో తోడ్పాటునందించి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు, ఎంపీడీవో సురేందర్, సూపర్వైజర్ దేవేంద్ర, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఏఎన్ఎం, ఆశ వర్కర్ల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా- రాజీవ్ యువ వికాసంపై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





(రాజన్న సిరిసిల్ల, తెలంగాణ తేజ) ఏప్రిల్ 03

యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారురాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తు న్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్ వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



ఇల్లంతకుంట మండలం (తెలంగాణ తేజ) ఏప్రిల్ 03 మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జంగంరెడ్డి పల్లె గ్రామంలో పదిలక్షల నిధులతో మంజూరైన నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ శాఖ అధ్యక్షులు మంద పెద్ద బాల్ రెడ్డి, తూముకుంట రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కుమ్మరివేణి తిరుపతి, ప్రధాన కార్యదర్శి పసునూటి రవి, తూముకుంట రఘుపతిరెడ్డి, మల్లారెడ్డి, రమణా రెడ్డి, తిరుపతి రెడ్డి, కుమ్మరివేణి వెంకన్న,పందుగు గణేష్, నూనె రాజయ్య, రాజు, మల్లమారి మల్లేష్, అనిల్, పందుగు వెంకటయ్య, కుమ్మర వేణి యాదగిరి, గొడుగు రామస్వామి, మంకాళి శ్రీనివాస్, తూముకుంట రాజిరెడ్డి, పారిపెల్లి మోహన్ రెడ్డి, మంద సత్తి రెడ్డి, పారిపల్లి బాలకృష్ణ, పారిపల్లి రాంరెడ్డి వొల్లాలా కనుకయ్య కుమ్మరివేణి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 03,ఏప్రిల్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు గురువారం కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాజ మనో హర్, బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు ,అధికారులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాల మోకాళ్ళ గుంపు విద్యార్థులకు టీ షర్ట్ వితరణ



సింగరేణి తెలంగాణ తేజ

సింగరేణి మండల కేంద్రమైన మోకాల గుంపు గ్రామంలోని ఎంపీపీఎస్ మోకాళ్ళ గుంపు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్టు పంపిణీ ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ గ ఆధ్వర్యంలో పోలంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, గుగులోత్ తేజ్య నాయక్ చేతులమీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరు నాయక్, మాజీ సర్పంచ్ దారావత్ బద్రు నాయక్ , తేజ్య నాయక్, దారావత్ మునిరామ్, పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు కామల్ల సుందరయ్య, అజ్మీరా దశ్రు నాయక్, అంగోత్ రమేష్, వర్స ,మోహన్ ,చీమల అజయ్ వాసం నాగమణి, సుజాత తదితరులు పాల్గొని బానోతు వంశీకృష్ణ, దివ్య దంపతుల కూతురు జన్మదిన సందర్భంగా టీ షర్టు పంపిణీ చేయడం జరిగిందని, వారికి కృతజ్ఞతలు తెలియజేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మోక్షిక నైరాకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ గుంపు గ్రామస్తులు, గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై చూపిస్తున్న కృషి, మంచి కార్యక్రమం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ ని అభినందించడం జరిగింది.

# ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, దళిత బహుజన నాయకుడు ఉపేందర్ మాదిగ



తొర్రూరు ఏప్రిల్ 03 (తేజ న్యూస్):

ఏప్రిల్ మాసంలో 5, 11, 14 తేదీలలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత దళిత బహుజన నాయకుడు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 న మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 11న మహాత్మ జ్యోతిబాపూలే 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ ముగ్గురు మహనీయుల జయంతులు ఏప్రిల్ మాసంలో రావడం వలన ఈ నెలను మహనీయుల జాతరగా నేటి యువత విద్యార్థి యువ కిశోరాలకు మహనీయుల యొక్క త్యాగాలు వారి యొక్క సేవలు ఆశయాలు తెలియజేయాలని వారి యొక్క జయంతి వేడుకలను ఒక పండుగ వాతావరణం లో ఊరువాడ గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. అంతే కాకుండా జయంతి వేడుకలలో మహనీయుల యొక్క ఆశయాలను సిద్ధాంతాలను యువత ముందుకు తీసుకపోయి వారి యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అధికారులు ఉద్యోగులు విద్యార్థి నాయకులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

## ఈ నెల 11న బార్ అసోసియేషన్ ఎన్నికలు

**హుజూరాబాద్ / ఏప్రిల్ 3 (తెలంగాణ తేజ):**
ఈ నెల 11 న హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో అధ్యక్ష పదవికి యతిపతి అరుణ్ కుమార్ మరియు బండి కళాధర్ లు పోటీలో ఉన్నారు .ప్రధాన కార్యదర్శి పదవికి బండి రమేష్, ఎర్రోళ్ల రమేష్, మరియు కామని సమ్మయ్య పోటీలో ఉన్నారు.కాగాఉపాధ్యక్షునిగా నూతల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గా పిట్టల రాజేష్, లైబ్రరీ కార్యదర్శిగా సిహెచ్. భాను కిరణ్, కోశాధికారిగా బాగోతం కుమారస్వామి, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీ గా ఇరుమండ్ల జయపాల్, సీనియర్ ఈసీ మెంబర్ గా బండి రవీందర్, జూనియర్ ఈసి మెంబర్ గా తునికి రవి, లేడీ ఈసీ మెంబర్ గా సి. శిరీష, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆడ్ హాక్ కమిటీ సభ్యులు నల్ల భూమిరెడ్డి, కంకణాల అమరేందర్ రెడ్డి, సికె. జేమ్స్ మరియు నక్క సత్యనారాయణ గార్లు తెలిపారు.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) ఏప్రిల్ 03**
భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని ఇల్లంతకుంట మాజీ ఎంపిటీసీ ఒగ్గు నర్సయ్య అన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ని బస్టాండ్ ఆవరణలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు నర్సయ్య మాట్లాడుతూ భూమి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాకల మల్లేశం, చెలిమిల్ల కనుకయ్య, బైరి బాలయ్య, పరాద మల్లేశం, మ్యాకల ఐలయ్య, ఎగుర్ల శ్యామ్, దత్తు, బైరి మల్లేశం, చుక్క కనుకయ్య, బీరయ్య, చుక్క బాబు, పెద్ది హరీష్, తొత్తల్ల ఐలయ్య, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతిని పరిరక్షించడమే నిజమైన అభివృద్ది

### అభివృద్ధి పేరుతో అడవులను నరకొద్దు

**- ప్రజా సంఘాల జేఏసీ నాయకులు - పోలాడి రామారావు.**



**తేజ న్యూస్ హుజురాబాద్ ఏప్రిల్ 03:**
హైద్రాబాదు సెంట్రల్ గా యూనివర్సిటీ లోని 400 ఎకరాలలో ఉన్న ఆహ్లాదకరం కలిగించే అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పేరుతో చెట్లను నరికి వెయాలనే ప్రయత్నాన్ని పాలకులు వెంటనే విరమించుకోవాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు.అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడు తుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూములలోని చెట్లను నరకవద్దని, వృక్ష సంపద కాపాడాలనే న్యాయమైన డిమాండ్ తో ప్రజాస్వామికంగా విద్యార్థులు ఆందోళన చేస్తుంటే అరెస్టులు చేయడం సరికాదని , అరెస్టు చేసిన విద్యార్థుల ను వెంటనే విడుదల చేసి ప్రభుత్వం హుందాగా వ్యవహరించాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను, విశ్వవిద్యాల యాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వ మే వాటిని తెగనమ్మాలని చూడటం చూస్తే కంచే చేను మేసిన చందంగా ఉందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.వృక్ష సంపద నాషనమైతే భవిష్యత్ తరాల మనుగడకే ప్రమాదమని, అభివృద్ది పేరుతో ఊహించని స్థాయిలో వృక్షాలను నరికి వేయడం హేయమైన చర్య అని, అర్థవంతమైన అభివృద్ది చేయాలంటే ప్రకృతిని రక్షించడం తప్పని సరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీ లో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగ పడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవరాశులను నాశనం చేసే కుట్రలను తిప్పికొట్టాలని.ప్రభుత్వ దమన కాండనపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని గురువారం మీడియా ద్వారా పోలాడి రామారావు పిలుపునిచ్చారు.

# రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి - డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్లు

### రక్షణ జిఎం చింతల శ్రీనివాస్



**మందమర్రి ఏప్రిల్ 03 (తెలంగాణ తేజ న్యూస్)**
రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తు, గనులు డిపార్ట్మెంట్ లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్లానింగ్, ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, కార్పొరేట్ రక్షణ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లు సూచించారు. మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం ఏరియా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రక్షణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తు, గనులు డిపార్ట్మెంట్ లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలక్ట్రికల్, మెకానికల్ డిపార్ట్మెంట్, గనుల్లో పాటించాల్సిన రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజనల్ రక్షణ అధికారి రఘుకుమార్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, గనుల రక్షణ అధికారులు, డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు పిట్ ఇంజనీర్లు, ఏరియా స్టోర్, వర్క్ షాప్, 132 కే.వీ, రామకృష్ణాపూర్, సి.హెచ్.పి సబ్ స్టేషన్ హెచ్.ఓ.డి లు, పాల్గొన్నారు.

# పాత్రికేయులందరు కలిసి కట్టుగా ఉండాలి

**- అన్ని మండలాల పాత్రికేయుల అభిప్రాయం మేరకే డివిజన్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు**

**- త్వరలో ప్రెస్ క్లబ్ అధికారంగా ప్రారంభం - అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్**

**తెలంగాణ తేజ ( మంథని ) :**
నాలుగు మండలాల సంబందించిన పాత్రికేయులని కలుపుకొని డివిజన్ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.డివిజన్ లో ఉన్న పాత్రికేయుల యొక్క సమస్యలు హక్కులను సాధించకోవడనికి పాటు పడుతుంది.అదే విధంగా ప్రెస్ క్లబ్ అందరికి ఆదర్శంగా ఉంటుందని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన సభ్యులందరితో కలిసి ప్రెస్ క్లబ్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.డివిజన్ లో ఉన్నటువంటి పాత్రికేయులు అందరి కోరిక మేరకు ఈ డివిజన్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా త్వరలోనే ప్రెస్ క్లబ్ అధికారంగా ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మహావాది సతీష్ కుమార్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం స్వీకరించారు.సభ్యత్వ రసీదును అందించారు.ఈ సందర్భంగా సతీష్ కు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్,పాత్రికేయులు చిలివేరి మహేందర్,పి ఎస్ అశోకన్, రామడుగు శ్రీనివాస్, చిర్ల రవీందర్, మాదేశీ శ్రవణ్, నాంపల్లి శ్రీనివాస్, సుభాన్, శంకర్, దాసరి రమేష్, మంథని లక్ష్మన్,అసంపల్లి స్వామి తో పాటు పాత్రికేయులు పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి అపన్న హస్తం అందించిన నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

**మృతుని కుటుంబ సభ్యులకు 57500 రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



తెలంగాణ తేజ ( ఏప్రిల్ 03 ధర్మారం ప్రతినిధి ): ధర్మారం మండలం నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1991 - 1992 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమతో కలిసి చదువుకున్న తోటి మిత్రునికి ఆపన్న హస్తం అందించారు.వివరాల్లోకి వెళ్లితే నంది మేడారం గ్రామానికి చెందిన దేవి రాజ నర్సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మృతునిది నిరు పెద కుటుంబం కావడం తో కుటుంబ పెద్దను కోల్పోయి దిన స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులకు ఎలాగైనా సహాయం అందించి అండగా నిలవాలని భావించిన తోటి పూర్వ విద్యార్థులు తల కొంత నగదును జమచేసి గురువారం రోజు మృతుని నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి 57500 రూపాయలను మృతుని భార్య , పిల్లలకు అందించి ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సంధర్భంగా కష్ట కాలంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆపన్న హస్తం అందించిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కన్నా తిరుపతి,కాంపెల్లి రాజేశం, సామంతుల రాజమల్లు, సామంతుల నార్సింగం, మిట్ట తిరుపతి ,%వీణ% మైబుబ్ ,వెల్పుల తిరుపతి ,పెంచికల సత్యనారాయణ, వెల్పుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప దెబ్బ లాంటిది

**- బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్**



రామగిరి తెలంగాణ తేజ :02
సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప దెబ్బ లాంటిదని బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మే హక్కు ఎవరికీ లేదని రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని అమ్మాలని చూస్తే బాగుండదని, సుప్రీంకోర్టు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, యూనివర్సిటీ భూములు అమ్మాలని చూస్తుందని అన్నారు. భూములు అమ్మ వద్దని, హెచ్ సి యూ విద్యార్థులు ఆందోళన చేస్తే వారితో మాట్లాడకుండా వారిపైన న లాటి చార్జ్ చేయించినా ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం అని, ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా భూముల జోలికి పోకుండా అభివృద్ధి ఎలా చేయాలి అని ఆలోచన చేసుకోవాలని పత్రికా ప్రకటనలో బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ సూచించారు

# ఇందుర్తివాసి తోట శారదకు డాక్టరేట్



హుస్నాబాద్/చిగురుమామిడి, ఏప్రిల్ 03(తెలంగాణ తేజ ఆర్సీ ఇంచార్జ్): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన తోట శారద డాక్టరేట్ సాధించింది. కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో "ఐత చంద్రయ్య సమగ్ర సాహిత్య పరిశీలన" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను శారదకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ పేర్కొన్నారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు జె.రమేష్ పర్యవేక్షణలో శారద ఈ పరిశోధనను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. పరిశోధకురాలు డాక్టర్. శారద మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన తనను డాక్టరేట్ సాధించే దిశగా ప్రోత్సహించి అన్నివేళలాలుగా వెన్నుదన్నుగా నిలిచిన తన తల్లిదండ్రులు తోట వెంకయ్య-లచ్చవ్వల ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. తన ఈ ప్రయాణంలో సహకరించిన అధ్యాపకులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించడంతో పాటు జాతీయ ఫెలోషిప్ కి ఎంపికైన శారదను భర్త మల్లేశంతో పాటు గ్రామస్తులు అభినందించారు.

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాం

**- ఆర్.జి-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు**




రామగిరి తెలంగాణ తేజ :01
సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించామని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు గాను గురువారం ఓ.సి.పి-2 ఉపరితల గని లో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 104 శాతంతో 65.11 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడంలో భాగంగా ఓ.సి.పి-2 ఉపరితల గనికి నిర్దేశించిన 27.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 30.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థకు అద్భుతమైన నాయకత్వంతో చక్కని మార్గదర్శకత్వం అందిస్తున్న సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ,ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్న డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంస్థలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, కాంట్రాక్టర్లకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ లక్ష్య సాధనలో ఎప్పటికప్పుడూ తగిన సహాయ సహకారాలను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రటరీలు వెంకటస్వామి, రామిండ్ల మనోహర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.